డబుల్ ఇంజన్‌లా మంగళగిరిని అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర-తాడేపల్లి : నేను, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ డబుల్ ఇంజన్ మాదిరిగా పనిచేసి మంగళగిరి నియోజకవర్గాన్ని వేగవంతంగా అభివృద్ధి చేస్తామని యువనేత నారాలోకేష్ చెప్పారు. ఎన్నికలప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పైన్‌వుడ్ అపార్ట్‌మెంట్ వాసులతో యువనేత లోకేష్ సోమవారం సమావేశమయ్యారు. లోకేష్ మాట్లా డుతూ రాబోయే 20 ఏళ్లలో మంగళగిరి ప్రజలకు అవసరమైన రోడ్లు, తాగునీరు, అండర్ గ్రౌండ్, డ్రైనేజి, రైతుబజార్లు, శ్మశానవాటికలు తదితర మౌలిక సదుపాయల కల్పనకు అవసరమైన మాస్టర్ ప్లాన్ తమవద్ద ఉంది, గెలిపిస్తే అభివృద్ధి దిశగా మంగళగిరిని పరు గులు తీయిస్తామని చెప్పారు. చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. తాడేపల్లి వాసులకు తాగునీటి కోసం గత టీడీపీ ప్రభుత్వ హయాంలో పనులు ప్రారంభిస్తే జగన్‌వచ్చిన తర్వాత నిలిపివేశారు. ఎయిమ్స్‌కు కనీసం నీటిసౌకర్యం కూడా కల్పించలేని దుస్థితిలో ఉన్నారు.

రావితోనే మేము ఆయన ఏ నిర్ణయం తీసుకున్న కట్టుబడి పనిచేస్తాం

విశాలాంధ్ర-పొన్నూరు : వైసీపీ ఆవిర్భావం నుంచి పార్టీకి కట్టుబడి పనిచేసిన పొన్నూరు నియోజకవర్గం మాజీ సమన్వయకర్త రావి వెంకట రమణకు సర్వేల ఆధారంగా తిరిగి ఆయనను పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా ప్రకటించబోతున్నారన్న సమయంలో సామాజిక సమీకరణాల పేరిట వేరొక వ్యక్తిని పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా పంపడంతో రావికి జరిగిన అన్యాయాన్ని జీర్ణించుకోలేక పోతున్నామని పొన్నూరు నియోజకవర్గ వైసీపీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక వైసీపీ నాయకుడు తజ్ముల్ బేగ్ ఇంటి వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ వైసీపీ ఆవిర్భావం నుంచి రావివెంకటరమణ పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్తగా, గుంటూరు జిల్లా అధ్యక్షుడిగా, కృష్ణ-గుంటూరు జిల్లాల కోఆర్డినేటర్‌గా పనిచేయ డంతో పాటు పొన్నూరు నియోజకవర్గంలో వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి పిలుపును జయప్రదం చేయటంలో కీలకపాత్ర వహించగా 2014లో పొన్నూరు అభ్యర్థిగా ఓడిపోయినప్పటికీ నియో జకవర్గాన్ని అంటిపెట్టుకొని కార్యకర్తలు, నాయకులకు అండగా నిలుస్తూ పార్టీని బలోపేతం చేయడ ంతో పాటు పార్టీ పటిష్టతకు తన వంతు కృషి చేశారన్నారు. 2024 ఎన్నికల సమీపిస్తుండటతో గత రెండేళ్లుగా వస్తున్న సర్వేల ప్రకారం తిరిగి రావి వెంకటరమణకు సీటు ఇస్తే గెలుపు ఖాయమని సర్వేలు బహిర్గతం చేయగా, ఎవరికీ తెలియని, గుర్తింపు లేని వ్యక్తిని పొన్నూరు నియోజకవర్గ అభ్యర్థిగా పంపడంతో తాము ఖంగు తిన్నామన్నారు. తామంతా రావి వెంకటరమణను కలిసి మీరు ఏ నిర్ణ యం తీసుకుంటే ఆ నిర్ణ యానికి మేమంతా కట్టుబడి పనిచేస్తామన్నారు. కార్యక్రమంలో తజ్ముల్ బేగ్, షేక్ టి.గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

పెదకాకానిలో అంబటి మురళి ప్రచారం

విశాలాంధ్ర-పెదకాకాని: మండల కేంద్రమైన పెదకాకానిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ కాకాని శివాలయం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అంబటి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వంలో పేదబడుగు బలహీన వర్గానికి అందరికీ సముచిత స్థానం కల్పించడం జరిగిందని, ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని కావున రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి ప్రతి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

4, 5 వార్డుల్లో సూపర్-సిక్స్ కార్యక్రమం

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణ పరిధిలోని 4, 5వ వార్డులో టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు ఆదేశానుసారం మంగళవారం బాబు సూపర్-సిక్స్ కార్యక్రమం నిర్వహించారు. పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో నారా లోకేష్‌కి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మండవ గోపాల రావు, రాజేష్ రెడ్డి, తాడేపల్లి పట్టణ 3, 4, 5వ వార్డు అధ్యక్షులు కార్యదర్శులు ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్ గెలుపుకు క్రైస్తవులు కృషి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: బడుగు బలహీన వర్గాల అభివృద్ధి అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు క్రైస్తవ సమాజమంతా ఐక్యతతో ఏకతాటిపైకి వచ్చి కృషి చేస్తుందని ఏపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి డాక్టర్ పోలే ముత్యం పేర్కొన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ అభ్యర్థుల విజయానికి క్రైస్తవులంతా కృషి చేస్తామని తెలియజేశారు. క్రైస్తవుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఓ పత్రికలో కార్టూను ప్రచురించి ఓటు బ్యాంకు రాజకీయాలు చేయడం సరికాదన్నారు. క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎం జోసఫ్, జోనల్ ఇన్చార్జి కేజే విక్టర్ పాల్, రాష్ట్ర కార్యదర్శి కె భక్త పాల్, పి జాకబ్ కుమార్, కొదమల ఎలైజా, డొక్కా సురేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

నులకపేట విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-తాడేపల్లి : విద్యార్థుల్లో దాగి ఉన్న సైంటిఫిక్ టెంపర్‌ను వెలికితీయటంలో భాగంగా జన విజ్ఞాన వేదిక, ఆంధ్ర ప్రదేశ్ వారు చేపట్టిన రాష్ట్ర స్థాయి సైన్స్ ప్రయోగాల వినూత్న పోటీలు-2024లో తాడేపల్లి మండల నులకపేట గ్రామ మండల పరిషత్ ఉర్దూ ప్రాథమికోన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని షేక్ సమీవున్ పాల్గొని రాష్ట్ర స్థాయి ద్వితీయ బహుమతి సాధించినట్లు జన విజ్ఞాన వేదిక ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు తెలియజేశారు. విద్యార్థిని, ప్రోత్సహిస్తున్న భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు షేక్ షాహిద్ అలీని ఊర్దూ పాఠశాలల ఉపతనిఖీ అధికారి ఎండీ ఖాసిం, మండల విద్యాశాఖ అధికారి-1 గరిక శాంత కుమారి, మండల విద్యాశాఖ అధికారి-2 డి.నాగేశ్వరరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ షేక్ జిలాని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ షఫీర్, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలియజేశారు.

కూటమిని ఓడించాలి

విశాలాంధ్ర-మంగళగిరి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆంధ్ర రాష్ట్రంలో టీడీపీ కూటమిని ఘోరంగా ఓడించాలని మాదిగ కార్పొరేషన్ సాధన సమితి రాష్ట్ర కో కన్వీనర్, వైఎస్ఆర్సిపి ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు చెరుకూరి కిరణ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మంగళగిరి నగరంలోని ఐబీఎన్ భవన్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో చెరుకూరి కిరణ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పై చంద్రబాబు దత్తపుత్రుడు మందా కృష్ణ అనుచిత వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పద మన్నారు. ఎన్నికలప్పుడే మందా కృష్ణకు మాదిగలు గుర్తుకు వస్తారని విమర్శించారు. గత ఎన్నికల సందర్భంగా టీడీపీని, బీజేపీని ఓడించమని చెప్పిన మందా కృష్ణ నేడు వాళ్ళను గెలిపించమని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాదిగ లకు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగడానికి అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. అలాంటి వ్యక్తిని ఓడించమని చెప్పడం దారుణమన్నారు. విజయవాడ ఎస్సీసెల్ నగర అధ్యక్షులు బూదాల శ్రీను, వైసీపీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి మేరీ కుమారి, యూత్ కార్యదర్శి జే మార్కు పాల్గొన్నారు.

ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పకడ్బందీగా చేపట్టాలి

కలెక్టర్ వేణుగోపాల రెడ్డి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అవసరమైన అన్ని ప్రక్రియలను రిటర్నింగ్ అధికారులు ప్రణాళిక ప్రకారం పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ రాజకుమారి, కమీషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజాతో కలసి సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారులతో కలిసి మరోసారి రిటర్నింగ్ అధికారులు పరిశీలించి పోలింగ్ రోజు వెబ్ కాస్టింగ్, వీడియోగ్రఫీ ఏర్పాట్లపై చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ అధికారులకు శిక్షణ, ఈవీఎంల ర్యాండమైజేషన్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపు, స్ట్రాంగ్ రూంల ఏర్పాటు, కమిషనింగ్, పోలింగ్ అధికారులకు డిస్ట్రిబ్యూషన్ కు సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లతో పాటు అవసరమైన సిబ్బందిని నియమించుకోవాలన్నారు. ఈవీఎంలకు సంబంధించిన విషయంలో రిటర్నింగ్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి ప్రతి విషయాన్ని స్వయంగా పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పోలింగ్ అధికారులకు, అత్యవసర సర్వీసుల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ అవసరమైన ఏర్పాట్లు, సిబ్బందిని నియమించుకోవాలన్నారు. సమావే శంలో రిటర్నింగ్ అధికారులైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, అదనపు కమిషనరు లక్ష్మీ రాజ్యం, ఆర్డీవో పి శ్రీఖర్, గుంటూరు పార్లమెంట్ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఎంపీ లావు భారీ మెజారిటీతో గెలవటం ఖాయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విలువలతో కూడిన రాజకీయాతో యువతరానికి స్ఫూర్తిగా ప్రజా సేవకు అకుంఠిత దీక్ష, అంకిత భావంతో ప్రజల మనసులు గెలుచుకున్న ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు భారీ మెజారిటీతో గెలవటం ఖాయమని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆకాంక్షించారు. టీడీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటింపబడిన సందర్భంగా పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలుని గుంటూరు పశ్చిమ టీడీపీ అభ్యర్థి గళ్ళా(పిడుగురాళ్ల) మాధవితో కలిసి సాయి కృష్ణ, తెలుగుయువత సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయాన్ని కాంక్షిస్తూ సైకిల్ గుర్తుతో కూడిన జ్ఞాపికను అందజేశారు. రాష్ట్ర తెలుగుయువత ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, చెరుకుపల్లి నాగరాజు, గుత్తికొండ కిరణ్, తల్లం శేఖర్ పాల్గొన్నారు.

ముస్లిం సమాజానికి పెమ్మసాని తక్షణమే క్షమాపణ చెప్పాలి

- వైఎస్సార్‌సీపీ డాక్టర్ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షులు వై. షేక్ డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకంగా దేశం కోసం ప్రాణాలు సైతం విడిచిపెట్టిన మహానేత సద్దాం హుస్సేన్ గురించి అనుచిత విమర్శలు చేసిన గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తక్షణమే తమ వ్యాఖ్యలను ఉప సంహరించుకుని ముస్లింలకు క్షమాపణ చెప్పాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ గుంటూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ వై. షేక్ డిమాండ్ చేశారు. మంగళవారం ఎత్తు రోడ్డు సెంటర్‌లో ఉన్న నేషనల్ గ్యాస్ట్రో అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లోని తన కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఎన్డీఏ కూటమి దేశానికే అత్యంత ప్రమాదకారి అని, ఇప్పటికే తెలుగుదేశం పార్టీ మతతత్వ పార్టీ అయినా బీజేపీతో పొత్తు కుదుర్చుకుని ముస్లింలను అణగదొక్కాలని కంకణం కట్టుకుందని ఆయన విమర్శించారు. తన ప్రసంగాల ద్వారా పెమ్మసాని చంద్రశేఖర్ తన నిజ స్వరూపాన్ని బయటపెట్టారన్నారు. ముస్లింలకు క్షమాపణ చెప్పకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

ఎస్సీ, ఎస్టీల పట్ల వివక్షతను తీవ్రంగా ఖండిస్తున్నాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఎస్సీ, ఎస్టీల పట్ల నానాటికీ పెరిగిపోతున్న వివక్షతను జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టీపట్టనట్లు వ్యవహరించటాన్ని ఖండిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ క్యాస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాగిశెట్టి ధర్మయ్య అన్నారు. గుంటూరులోని క్లాస్-4 అసోసియేషన్ భవనంలో మంగళవారం సాయంత్రం మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ నాగిశెట్టి ధర్మయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాలను కట్టడి చేయకపోవడం అధికారుల కులోన్మాదానికి నిదర్శనమని దుయ్యబట్టారు. పీఆర్ శాఖలో పని చేసే పి.చిన్నబాబు, ఎస్టీ సంక్షేమంలో పని చేసే లామ్ రాజు, గోవింద్ నాయక్‌లకు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా ఇతరుల వద్ద ముడుపులు తీసుకుని ప్రమోషన్లు కట్టబెడుతున్నారని ఆరోపించారు. ఇటువంటి దుర్మార్గాలకు వ్యతిరేకంగా ధర్మ పోరాటానికి అతి త్వరలో సిద్ధకానున్నట్లు ఆయన ప్రకటించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ యాక్ట్ పై స్పష్టమైన విధానాన్ని మ్యానిఫెస్టోలో ప్రకటించని రాజకీయ పార్టీలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటు వేయరాదని ఎస్సీ, ఎస్టీలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ప్రకాష్‌కుమార్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ టీచింగ్ స్టాఫ్ అధ్యక్షులు చుక్కా నాగభూషణం, డీఆర్‌డీఏ ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర నాయకులు తలకాయల అశోక్ కుమార్, చిన్నబాబు, అంకం శ్యామ్, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి హిందూ ఫార్మశి కళాశాలలో స్పోర్ట్స్ మీట్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అమరావతిరోడ్డులో గల హిందూ ఫార్మశీ కళాశాలలో ఈ నెల 27, 28 తేదీలలో 'స్పార్ధా యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2కె24' జరగనున్నాయని ఆ కళాశాల చైర్మన్ జూపూడి రంగరాజు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం హిందూ ఫార్మశీ కళాశాలలోని సమావేశ హాలు నందు స్పోర్ట్స్ మీట్‌కు సంబందించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. అనంతరం జూపూడి రంగరాజు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీన కళాశాల గ్రౌండ్‌లో ఉదయం 10 గంటలకు జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా గుంటూరు జిల్లా జడ్జి వైవీఎస్‌బిజీ పార్ధ సారధి, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి.వెంకటేశ్వరరావు తదితరులు హాజరుకానున్నట్లు తెలిపారు. అదేవిధంగా 28వ తేదీ సాయంత్రం 4గంటలకు కళాశాలలోని స్వామి వివేకానంద సెమినార్ హాలులో జరిగే ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర ఫార్మశీ కౌన్సిల్ రిజిస్ట్రార్ డాక్టర్ విలియం కేరీ హాజరుకానున్నట్లు చెప్పారు. ఈ మీట్‌కు రాష్ట్రంలోని అన్ని ఫార్మశీ కళాశాలల 350 మంది విద్యార్థులు పాల్గొంటారని అన్నారు. చదువుతో పాటు ఆటల పోటీలు వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు. స్పోర్ట్స్ వల్ల దైనందిన జీవితం మెరుగుపడుతుందని జూపూడి రంగరాజు వెల్లడించారు. వాలీబాల్, త్రోబాల్, కబడ్డీ, క్యారమ్స్, చెస్ తదితర ఆటలు జరగ నున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం.మధు సూధనరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఎంవీ నాగభూషణం, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కొండా రవికుమార్, ఫార్మా.డి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య, ఫిజికల్ డైరెక్టర్ లెఫ్టినెంట్ సీహెచ్.అజిత్‌బాబు పాల్గొన్నారు.

రష్యన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌తో కేఎల్‌యూ ఎంఓయూ

విశాలాంధ్ర-తాడేపల్లి : రష్యాలోని రష్యన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ సైబీరియన్ బ్రాంచ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోలార్-టెరెస్ట్రియల్ ఫిజిక్స్ అనే సంస్థతో కేఎల్ డీమ్డ్ యూనిర్సిటీ లోని ఈసీఈ విభాగం అవగాహనా ఒప్పందం కుదుర్చు కున్నట్లు వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసా రదివర్మ తెలిపారు. కేఎల్ డీమ్డ్ యూనిర్సిటీ నుంచి డాక్టర్ డి.వెంకట రత్నం సంబంధిత బృందాలకు నాయకత్వం వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అంతరిక్షంలోని వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులపైన పరిశోధనాలు, శాస్త్ర సాంకేతిక రంగంలో పరస్పర సహకారం కోసం ఈ అవగాహనా ఒప్పందం చేసుకున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ అవగాహన ఒప్పందం వలన కేఎల్‌యూలోని ఈసీఈ విభాగం అంతరిక్ష వాతావరణంపై దృష్టి సారించి శాస్త్రీయ, విద్యా పరమైన సహకారం కోసం ఒక ఫ్రేమ్‌వర్క్‌ను ఏర్పాటు చేస్తుందన్నారు. యూనివర్సిటీ ఐఎస్టీపీ-ఆర్ఏఎస్‌ల మధ్య సన్నిహిత మైత్రిని ఏర్పరచడానికి, ఉమ్మడి శాస్త్ర సాంకేతిక కార్యకలాపాలను సులభతరం చేయడానికి అవగాహనా ఒప్పంద పత్రాలపైన సంతకాలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వర్సిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారది వర్మ, ప్రో వైస్ చాన్సులర్లు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.సుమన్, డాక్టర్ ఎం.శ్రీధర్, డాక్టర్ సంపత్ కుమార్ పాండా పాల్గొన్నారు.

బీసీ సెల్ అధ్యక్షుడిగా కొల్లేరు

విశాలాంధ్ర-పొన్నూరు: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పొన్నూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా కొల్లేరు శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ సందర్భంగా స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో పలువురు ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. పొన్నూరు పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా నియమించిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, పొన్నూరు శాసనసభ్యులు కిలారి రోశయ్య లకు శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలియజేశారు.

సకల సౌభాగ్యాలు ఇచ్చే దేవత నిదానంపాటి అమ్మవారు

విశాలాంధ్ర-గుంటూరు : లోక కల్యాణం కోసం భూమిపై పార్వతీ దేవి అవతారమే నిదానంపాటి లక్ష్మీ అమ్మవారు అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. స్థానిక నల్లచెరువు 12వ లైను ఎల్‌బీ నగర్‌లో ఉన్న శ్రీనిదానంపాటి లక్ష్మీ అమ్మవారి త్రిశక్తి పీఠంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైసీపీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా రజిని మాట్లాడుతూ సకల సౌభాగ్యాలు ఇచ్చే దేవత నిదానంపాటి అమ్మవారు అని పేర్కొన్నారు. 28వ డివిజన్ కార్పొరేటర్ పడాల సుబ్బారెడ్డి, మాలమహానాడు నగర అధ్యక్షుడు జేవీఎస్ నాగరాజు ఆహ్వానం మేరకు ఆలయాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కొద్ది సేపు ముచ్చటించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జె.బాలఅంకయ్య(స్వామి), ఇతర కమిటీ సభ్యులు రజినిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్ద అంకాలు, సురేష్, రామారావు, సాయి, శ్రీనివాసులు, విఘ్నేష్, లక్ష్మణ్, వైసీపీ నాయకులు నర్సిరెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని 12వ వార్డులోని ముస్లిం నాయకులు గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మొహమ్మద్ నజీర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. 12వ వార్డుకి చెందిన వైసీపీ నాయకులు సయ్యద్ అలీ, డౌన్ రిజ్వాన్, ఆటోనగర్ సత్తార్, బాబు, సలాం, ఆరిఫ్, రఫీతోపాటు దాదాపు 200 పైగా కుటుంబాలకు చెందిన వారు పార్టీలో చేరారు. నసీర్ మాట్లాడుతూ వైసీపీ అరాచక ప్రభుత్వంలో మైనార్టీల కుటుంబాలకు ఎటువంటి న్యాయం జరగలేదన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజల కోసం ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి వారి సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఒక సెక్యులర్ పార్టీ బడుగు బలహీన మైనారిటీ వర్గాలకు ఎల్లప్పుడు తోడుగా ఉంటుందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

పేదలకు సాయం చేయడమంటే అల్లాకు సేవ చేయడమే:

పేదలకు సాయం చేయడం అల్లాకు సేవ చేయడమేనని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మొహమ్మద్ నసీర్ అన్నారు. మంగళవారం సాయంత్రం 12వ వార్డు ముఫ్తి స్ట్రీట్‌లో జరిగిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొన్నారు. అనంతరం ముస్లిం సోదరులకు భోజనం వండించి ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు సంపూర్ణంగా ఉండాలని ఆకాంక్షించారు.

పెమ్మసాని నోరు అదుపులో పెట్టుకో

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : టీడీపీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని ముస్లిం హక్కుల పోరాట సమితి (ఎంహెచ్‌పీఎస్) జిల్లా అధ్యక్షులు షేక్ ఇలియాస్ హెచ్చరించారు. మంగళవారం ముస్లిం హక్కుల పోరాట సమితి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముస్లిం మనోభావాలకు వ్యతిరేకంగా బీజేపీతో పొత్తు పెట్టుకున్న టీడీపీ ముస్లిం మనోభావాలు గాయపడేలా ప్రసంగాలు చేయటం విచారకరమని ఆవేదన వ్యక్తంచేశారు. ఎక్కడో అమెరికాలో ఉన్న పెమ్మసానికి ముస్లింల మనోభావాలు తెలియవని, సద్దాం హుస్సేన్ అంటే ప్రపంచంలోని ముస్లింలంతా ఒక హీరోగా భావిస్తారని, అటువంటి వ్యక్తిని నియంతగా పోల్చడం సరికాదని హితవు పలికారు. సద్దాం హుస్సేన్‌ను కుక్కలా తన్ని అమెరికా వారు ఉరితీశారని పెమ్మసాని చంద్రశేఖర్ అనటం ముస్లింలను కించపరచటమే అని ఇలియాస్ ఆవేదన వ్యక్తంచేశారు. ఇటువంటి వ్యాఖ్యలు పునరావతం కాకుండా చూసుకోవాలని ఆయన హితవు పలికారు. కార్యక్రమంలో ఎంహెచ్‌పీఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు పఠాన్ అమీర్ ఖాన్, పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్. సిరాజ్, జిల్లా నాయకులు మహమ్మద్ అజీస్ తదితరులు పాల్గొన్నారు.

యాదవులను జెండాలు మోసే వారిగానే చూస్తున్నారు

విశాలాంధ్ర-మంగళగిరి : యాదవులను జెండాలు మోసేవారుగాను, ఓటు వేసే యంత్రాలుగా చూసే వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీలను రానున్న ఎన్నికల్లో ఓట్లతో బుద్ధి చెబుతామని ఓబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగి రేకుల వరప్రసాద్ యాదవ్ హెచ్చరించారు. మంగళగిరి నగరంలోని ఐబిఎన్ భవన్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లాలో 17 అసెంబ్లీ స్థానాలు ఉంటే కనీసంగా ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ వారంరోజుల లోపల అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు మరొకసారి ఆలోచించి సీట్లు కేటాయించని పక్షంలో యాదవుల సత్తా ఏమిటో నిరూపిస్తామని హెచ్చరిక చేశారు. రానున్న రెండు మూడు రోజుల్లో 50 వేలతో రాజకీయ బహిరంగ సభ పెట్టి ప్రజాప్రతినిధులుగా గెలుపొందిన జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు యాదవ కుల సంఘాలతో కలసి చర్చించి భవి ష్యత్తు రాజకీయ ప్రణాళికను రూపొందిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో ఏపీ యాదవ మహాసభ కార్యదర్శి దొంతిబోయిన శ్రీనివాస్ యాదవ్, యాదవ సంఘం నాయకులు పేరయ్య యాదవ్, కుర్ర పున్నారావు యాదవ్ పాల్గొన్నారు.

పెమ్మసాని అనుచిత వ్యాఖ్యలపై ఖండన

విశాలాంధ్ర-దుగ్గిరాల : ముస్లిం మైనార్టీల మనోభావాలను కించపరిచేలా సద్దాం హుసేన్ గురించి తెలుగుదేశం పార్టీ గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన అనుచిత వ్యాఖ్యలు దారుణమని వైసీపీ మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సుభాని ఖండించారు. దుగ్గిరాలలోని ముర్తుజానగర్‌లో మంగళవారం ముస్లిం పెద్దలతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడారు. రాజకీయ విమర్శలు ఆయా పార్టీలపరంగా వారు అవలంభించిన విధానాలపై ఉండాలే కానీ వైసీపీ నాయకులు సద్దాం హుసేన్‌లా ప్రవర్తిస్తున్నారని, సద్దాం హుసేన్ కూడా తన ఇష్టారీతిగా వ్యవహరించినందునే బంకర్‌లో దాగి ఉన్న పిచ్చి కుక్కను కొట్టినట్లు కొట్టి చంపారంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ఆ విషయం గురించి చెప్పాల్సి వస్తే చాలా విషయాలు మాట్లాడాల్సి వస్తుందని, అది ఇక్కడ అప్రస్తుతమని అన్నారు. పరమత సహనంతో మెలిగే భారతదేశంలో ముస్లింల మనోభావాలను కించపరిచేలా రాజకీయాలతో ముడిపెట్టి వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పి తన మాటలను ఆయన వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మైనార్టీ నేతలు షేక్ రషీద్ సాహెబ్, షేక్ జాను సాహెబ్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

ర్యాలీలు, ప్రచారాలకు అనుమతులు తప్పనిసరి : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేయాలంటే తప్పనిసరిగా 48 గంటల ముందే దరఖాస్తు చేసి, అనుమతి పొందాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ) కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళ వారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో కేంద్ర ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో, పశ్చిమ నియోజకవర్గ ఆర్‌ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రస్తుతం సార్వత్రిక ఎన్ని కల్లో భాగంగా వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ ప్రచార ర్యాలీలు, ఇంటింటి ప్రచారాలు చేపట్టడానికి 48 గంటల ముందే రిటర్నింగ్ అధికారి నుండి తగిన అనుమతులు పొందాలని, అందుకు తగిన విధంగా జీఎంసి ప్రధాన కార్యాలయంలో తూర్పు, పశ్చిమ నియోజక వర్గాలకు వేరువేరుగా సింగిల్ విండో కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. సభలు, సమావేశాలు, ర్యాలీలు, లౌడ్ స్పీకర్ల వినియోగం, బోర్డులు, బ్యానర్లు, తాత్కాలిక పార్టీ కార్యాలయాల ప్రారంభం తదితర అంశాలకు సంబంధించి రిటర్నింగ్ అధికారి నుండి అనుమతి పొందాలన్నారు. సమావేశంలో ఏఆర్ ఓలు ప్రదీప్ కుమార్, వెంకట లక్ష్మీ, మేనేజర్‌ప్రసాద్, సూపరిండెంట్ పద్మ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పటిష్టంగా అమలు చేయాలని, ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలు అత్యంత అప్రమత్తంగా విధులు నిర్వహించాలని కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ చాంబర్ లో ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సీ విజిల్ యాప్‌లో అందే ఫిర్యాదులను ఎట్టి పరిస్థితుల్లోను నిర్దేశిత సమయంలో హాజరై పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా ఉన్న బ్యానర్లు తొలగించండి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళవారం 87 మంగళగిరి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలో ఉన్న అన్ని ప్రధాన రాజకీయ పార్టీల కేంద్రాల వద్ద నిబంధనల ప్రాప్తి, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి జెండాలు, హోర్డింగులు, బ్యానర్లు ఉన్నాయా, నిబంధనలను ఉల్లంఘించారా? అన్న విషయాన్ని రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ రాజకుమారి గణియా స్వయంగా పరిశీలించారు. తదుపరి 9 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలకు తగు సూచనలు ఇచ్చి నిబందనలకు విరుద్ధంగా ఉన్న బ్యానర్లను, హోర్డింగులను తొలగించి అ ఫోటోలను స్వయంగా పంపమని సూచనలు చేశారు.

వాహనాల తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు

విశాలాంధ్ర-తాడేపల్లి : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఈసీ ఫ్లయింగ్ స్క్వాడ్‌తోపాటు పోలీసు అధికారులు కూడా వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. అందులో భాగంగా సోమ వారం ప్రకాశం బ్యారేజ్ తాడేపల్లి పరిధిలో గల చెక్‌పోస్ట్ మార్గంలో రాకపోకలు సాగించే వాహనాలను తాడేపల్లి పోలీస్ అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఆదివారం టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ వాహనాన్ని, నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ వాహనాన్ని కూడా పోలీసులు తనిఖీలు చేసి పంపించారు. ఈ తనిఖీలు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతవరకు కొనసాగుతుంది. ఎన్నికల నియమావలికి ఉల్లఘంన జరిగినట్లయితే సామాన్య ప్రజలు సైతం ఎన్నికల సంఘం దృష్టికి తెచ్చేందుకు ఎన్నికల సంఘం సి విజిల్ యాప్‌తో పాటుగా టోల్ ఫ్రీ నెంబర్ 1950ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎక్కడైనా ఎవరైనా ఓటర్లు మభ్యపెట్టుటకు మద్యం, పంచిన సంఘటనలు వారి దృష్టికి వచ్చినట్లైతే పైన తెలిపిన యాప్‌లో లేదా నేరుగా టోల్ ఫ్రీ నెంబర్‌కు సమాచారం ఇవ్వవచ్చునని ఈసీ తెలియజేసింది.

జగన్ విముక్త రాష్ట్రమే ధ్యేయం

విశాలాంధ్ర-గుంటూరు : జగన్ విముక్త రాష్ట్రమే ధ్యేయంగా వచ్చే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని టీడీపీ గుంటూరు నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్ పిలుపునిచ్చారు. అర్బన్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో ప్రభాకర్ మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి విజయమే లక్ష్యంగా అందరు సమష్టిగా పనిచేయాలన్నారు. కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికారం కోసం జగన్ రెడ్డి అండ్ కో చేస్తున్న కుయుక్తులు, కుట్రలు, దౌర్జన్యాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రజలంతా ఏకమై టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి మద్దతుగా నిలవాలన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రానికి స్వర్ణయుగం వస్తుందన్నారు. రాష్ట్రానికి పట్టిన శని కొద్దిరోజుల్లో వీడిపోతుందని, సంక్షేమం, అభివృద్ధి నిరంతరంగా కొనసాగుతూ దేశంలోనే ఆదర్శవంతంగా నిలుస్తుందన్నారు. వైసీపీ తిరిగి అధికారంలోకి వస్తే రాష్ట్రం మరింత అధఃపాతాళానికి వెళ్ళుతుందన్నారు. ప్రతి ఒక్కరిని పోలింగ్ బూత్ వరకు తీసుకువచ్చి ఓటు వేయించే విధంగా పనిచేయాలని సూచించారు.

ఎస్ఈని కలిసిన ఈదులమూడి మధుబాబు

విశాలాంధ్ర-గుంటూరు : ది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మునిసిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఈదులమూడి మధుబాబు, గుంటూరు నగరపాలక సంస్థ యూనియన్ కమిటీ సభ్యులు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో సూపరిం టెండింగ్ ఇంజనీర్‌గా బాధ్యతలు చేపట్టిన శ్యాంసుందర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగంలో 1060 మంది ఔట్‌సోర్సింగ్ పద్ధతిపై విధులు నిర్వహిస్తున్నారని, వీరందరి పీఎఫ్‌కు సంబంధించిన జాయింట్ డిక్లరేషన్ అంటే వారి పేరు పీఎఫ్ ఖాతాలో తప్పుగా నమోదైన లేక వారి పుట్టిన తేదీ తప్పుగా నమోదైన ఈపీఎఫ్ కార్యాలయానికి ఈ జాయింట్ డిక్లరేషన్ సమర్పించిన ఎడల ఆ కార్యాలయం వారు ఏదైతే తప్పుగా నమోదు అయిందో దానిని సరిచేసి ఆ కార్మికులకు పీఎఫ్ ఖాతా నుంచి రుణాలు పొందే అవకాశం కల్పిస్తారని అన్నారు. అయితే ఈ జాయింట్ డిక్లరేషన్ ఫారం మీద నగరపాలక సంస్థలోని ఇంజనీరింగ్ విభాగంలో ఎవరో ఒక డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతకం చేయాల్సి ఉందని, వారు సంతకం చేసే ముందు కార్మి కుడు ఎక్కడైతే విధులు నిర్వహిస్తున్నారో ఆ ఏఈ వారి దగ్గర పనిచేస్తున్నట్టు ధ్రువీకరించిన యెడల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతకం చేస్తారని, అయితే గతంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న శ్రీనివాస్ రెడ్డి బదిలీ అవ్వటం కారణంగా ఎవరికి ఈ బాధ్యతలు అప్పగించలేదన్నారు. కార్మికులు రుణాలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, త్వరగా ఈ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకొని వెళ్లి ఎవరో ఒకరికి ఈ ఆథరైజేషన్ అప్పగించాలని కోరారు.కమిటీ సభ్యులు నాకి పోగు సుమన్, ఏసుబాబు, భాస్కర్‌రావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఐఎంఏలో 'నిరంతర వైద్య, విద్యా కార్యక్రమం'

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గుంటూరు శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 28వ తేదీ గురువారం సాయంత్రం ఐఎంఏ భవనంలో 'నిరంతర వైద్య, విద్యా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ నూతక్కి శ్రీనివాసరావు, డాక్టర్ బూసిరెడ్డి నరేందర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కనుమూరి శ్రీనివాసరావు, 'సెప్సిస్ చికిత్సలో గోల్డెన్ అవర్'అనే అంశంపై డాక్టర్ నీరస్ రావెల 'సెప్సిస్ చికిత్సలో అత్యాధునిక యాంటీ బయాటిక్స్'అనే అంశంపై మాట్లాడనున్నట్లు తెలిపారు. వైద్యులందరూ ఈ నిరంతర వైద్య, విద్యా కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు.

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

పోలింగ్ కేంద్రాల వద్ద ఆటంకాలు కలిగిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-శావల్యాపురం: ఎన్నికల నిబంధ నలను అతిక్రమించి పోలింగ్ కేంద్రాల వద్ద అటంకాలు కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ విఎస్ఎన్ వర్మ అన్నారు. పోలీసులు, కేంద్రబలగాలపై గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కల్పించేందుకు వేల్పూరు గ్రామంలో మంగళవారం కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. డిఎస్పి మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ప్రజలందరూ గుంపులుగా ఉండరాదని, రాజకీయపార్టీల జెండాలు కట్టరాదని, ర్యాలీలకు అనుమతులు లేవని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. యువకులు, ఉద్యోగులు గొడవల్లో తలదూర్చి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.ఆధారాలు లేకుండా నగదును బదిలీ చేయడం, బెట్టింగ్లకు పాల్పడడం చట్టరీత్యా నేరమన్నారు. పోలింగ్ రోజున 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ప్రజలంతా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగిం చుకోవాలన్నారు. గ్రామాల్లో సమస్యలుంటే పోలీసులకు సమాచారమందిం చాలని, లేకుండా సి-విజిల్ యాప్ నందు పిర్యాదు చేయాలని తెలిపారు. వినుకొండ టౌన్, రూరల్ సిఐలు సాంబశివరావు, సుధాకర్ రావు, ఐనవోలు ఎస్ఐ లక్ష్మీనారాయణ, స్థానిక ఎసై చల్లా సురేష్, పాల్గొన్నారు.

తామంతా ఐక్యంగా ఉన్నాం.. వైసీపీ గెలుపు కోసం కృషి చేస్తాం

విశాలాంధ్ర-నరసరావుపేట : పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట అసెంబ్లీ నియోజక వర్గంలో వైసీపీ నాయకులందరూ ఐక్యంగా పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నామని, రానున్న ఎన్నికల్లో మూడోసారి వైసీపీ జెండా ఎగరవేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి ఆసుపత్రిలో వైసీపీ అసమ్మతి నేతలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. గత ఐదు ఆరు నెలలుగా నరసరావుపేట వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లో కొంత అసంతృప్తి ఏర్పడిందని, పార్టీ అధిష్టానం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇటీవల అసమ్మతి నేతలను, ఎమ్మెల్యేను పార్టీ కార్యానికి పిలిపించి మాట్లాడార న్నారు. ప్రస్తుతానికి అసమతిని పక్కనపెట్టి తామందరం ఐక్యంగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేస్తామని అసమ్మతి నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకటిం చారు. అసమ్మతి నేత డాక్టర్ గజ్జల బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ తమను, తన కుమారుడు డాక్టర్ గజ్జల భార్గవ్ రెడ్డిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలిపించి స్వయంగా మాట్లాడారని, పార్టీ గెలుపు కృషి చేయాలని సూచించా రని, ముఖ్యమంత్రి పిలుపు మేరకు తాము నియోజకవర్గంలో పార్టీని గెలిపిం చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేస్తా మని తిరిగి నియోజకవర్గంలో వైసీపీ జెండా ఎగరవేస్తానన్నారు. మాజీ మార్కెట్ చైర్మన్ అనీఫ్, రొంపిచర్ల జెడ్పీటీసీ పిల్లి ఓబుల్ రెడ్డి, పాల్గొన్నారు.

పంటల మార్పిడి పై రైతులకు అవగాహన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో వి.రెడ్డి పాలెం గ్రామంలో మంగళవారం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు పంటల మార్పిడి విధానం పై అవగాహన కలిగిం చారు. విలేజ్ మ్యాప్ ద్వారా రైతులకు పంటల సాగు విధానం పై అవగాహన కలిగించారు. రైతులు పంటల సాగులో తీసుకోవల సిన జాగ్రత్తలు గురించి వివరించారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు వచ్చే పంటలు సాగు చేరుకోవాలని అన్నారు.రైతులు సాగు చేస్తున్న పైర్లకు వచ్చే చీడపీడల నివారణకు వాడవలసిన మందులు గురించి వివరించారు. అదే విధంగా రైతులు సాగు చేస్తున్న పంటలకు ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధర గురించి వివరించారు. విలేజ్ మ్యాప్ ద్వారా పంటల సాగు విధానం రైతులను విశేషముగా ఆకట్టుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

తండ్రీకొడుకులకు జాతీయ బహుమతులు

విశాలాంధ్ర - వినుకొండ : ఈ నెల 23 వ తేదీన విజయవాడ స్ఫూర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహిం చిన చిత్రకళా పోటీలలో వినుకొండ చిత్రకారుడు వజ్రగిరి జెస్టిస్ సీనియర్ చిత్రకారుల విభాగంలో తృతీయ బహు మతి లభించింది. కుమారుడు బెన్ జేసన్కు సబ్ జూనియర్ స్టూడెంట్స్ విభాగంలో మొదటి కన్సోలేషన్ బహుమతి లభించిందని నిర్వాహకులు స్ఫూర్తి శ్రీనివాస్ తెలిపారు. ప్రముఖ చిత్రకారులు, రాజకీయ ప్రముఖులు, కవులు, కళాకారులు, పాస్టర్లు, ఉపాధ్యాయులు, వివిధ కళాసంస్థల ప్రతినిధులు జెస్టిస్కు, ఆయన కుమారుడు జేసన్కు అభినందనలు తెలిపారు.

సీఐ చిన్న మల్లయ్యపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-మాచర్ల : కారంపూడి మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు చప్పిడి రాము పై దుర్భాషలాడుతూ తుపా కీతో బెదిరింపుకు పాల్ప డిన కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్న మల్ల య్యపై చర్యలు తీసుకోవాలని మంగళవారం ఎన్నికల అధికారికి ఆ పార్టీ నాయకులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కుర్రి శివారెడ్డి ఫిర్యాదు చేశారు. యాగంటి మల్లికార్జునరావు మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన సర్కిల్ ఇన్స్పెక్టర్ నిబంధనలు అతిక్రమి ంచి చప్పిడి రాముపై దౌర్జన్యానికి పాల్పడటమే గాక, పబ్లిక్ స్థలంలో రివాల్వర్ తీసి ప్రజ లను భయభ్రాంతులకు గురి చేసి, రాము కుటుంబాన్ని బూతు పదాలతో దూషించాడన్నారు. సీఐ మల్లయ్యపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మూడవత్ వజ్రం నాయక్, బుస్సా రామాం జనేయులు, పిన్నంశెట్టి కృష్ణ, పాల్గొన్నారు.

వైసీపీలో చేరికలు

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజక వర్గంలోని శావల్యాపురం మండలం కనమర్ల పూడి గ్రామం నుంచి 10 కుటుంబాలు విను కొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీలోకి చేరగా, వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పార్టీ చేరిన ప్రతి ఒక్కరూ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులని, వీరికి పార్టీలో తగిన గుర్తింపు గౌరవం ఉంటుందని తెలిపారు.

అనధికార విద్యుత్ కోతలతో ప్రజలు అగచాట్లు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పిడుగురాళ్ల పట్టణంలోని విద్యుత్శాఖ అధికారులు తమ ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ వినియోగదారులను తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తున్నారని పట్టణ ప్రజలు ఆగ్రహ వేశాలు వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని గాంధీనగర్, జానపాడు రోడ్డు, మున్సిపల్ ఆఫీస్ స్టేషన్ రోడ్డు తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా ప్రజలు తెలిపారు. విద్యుత్ సరఫరా ఉదయం ఎనిమిది గంటల నుండి రెండు గంటలు వరకు, నాలుగు గంటల వరకు కొనసా గుతుందన్నారు. ఇదేమని అడిగితే సంబంధిత శాఖ అధికారుల నుంచి నిర్లక్ష్య పూరితమైన సమాధానం లభిస్తుందని వినియోగదారులు అంటున్నారు. అసలే వేసవికాలం కావడంతో విద్యుత్ సరఫరా లేకపోవడం మూలంగా వృద్ధులు, చిన్నారులు తీవ్ర ఉక్క పోతతో అల్లాడిపోతున్నారని ఆవేదన చెందుతున్నారు. దీనికి తోడు భూగర్భ జలాలు అడుగంటి అరకొరకుగా బోర్లు నుండి నీరు వస్తుందన్నారు. నీటి కొరకు ప్రజలు తీవ్ర ఇబ్బం దులు పాలు అవుతున్నట్లు తెలిపారు. ముందస్తు సమా చారం ఇస్తే కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాట్ల ద్వారా నీటిని నిల్వ చేసుకుంటామని ప్రజలు తెలుపుతున్నారు. విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లుగా పత్రికా సమాచారం కూడా ఇవ్వలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నెలలో శని వారాల లో మాత్రమే విద్యుత్ నిలిపి సంబంధిత ప్రాంతాలలో విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్నట్లు పత్రికల ద్వారా సమాచారం ఇచ్చేవారన్నారు. ఈ నెలలో నాలుగు పర్యా యాలు ఏ విధమైన సమాచారం ఇవ్వకుండా విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లుగా వినియోగదారులు ఆగ్రహ వేశాలు వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై సంబంధిత విద్యుత్ శాఖ అధికారి వివరణ కోరగా గత రాత్రి గాంధీనగర్ వాటర్ ట్యాంకులు వద్ద గుర్తుతెలియని వాహనం స్తంభాన్ని ఢీ కొనటం మూలంగా అత్యవసర పరిస్థితుల్లో మరమ్మత్తులు చేయవలసి వచ్చింది అన్నారు. అందువలన పత్రికలకు సమాచారము ఇవ్వలేదని తెలి పారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు ఆయన తెలిపారు. జానపాడులో పరీక్ష కేంద్రము లేనందువలన ఆదివారం జానపాడు ఫీడర్ నిలిపివేసి మరమ్మతులు నిర్వహించినట్లు తెలిపారు. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణంలోని ట్రాన్స్ఫార్మర్లు, వైర్లు మరమ్మత్తులు చేయడం జరుగుతుందన్నారు.

జగన్ లాంటి మోసకారి మరొకరు లేడు : జీవీ

విశాలాంధ్ర - వినుకొండ : రాష్ట్ర చరిత్రలో జగన్ లాంటి మోసకారి మరొకరు లేడని పల్నాడు తెలుగుదేశం పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు మంగళవారం తెలిపారు. తెల్లారిలేస్తే పేదలు, పెత్తందార్ల మధ్య పోటీ అంటున్న ముఖ్యమంత్రి జగన్ అయిదేళ్లలో 100కుపైగా సంక్షేమపథకాలు రద్దు చేశారని, అలాంటి వ్యక్తి పేదల పక్షపాతి ఎలా అవుతారో చెప్పాలని డిమాండ్ చేశారు. నవ రత్నాలు, బటన్ నొక్కుడు సంక్షేమం పేరిట పేదలకు పది రూపాయలు ఇచ్చి వంద రూపాయలు బొక్కేస్తున్న దగా కోరు పాలనను ఎంతకాలం సమర్థించు కుంటారని ప్రశ్నించారు. ఇది తాము అంటున్న మాట కాదని, జగన్ చేసిన మోసాలు, పాపాలకు కసితో రగిలిపోతున్న ప్రజల చేతుల్లో ఈ ఎన్నికల్లో వైకాపా పని, దెబ్బకు ఠా జగన్ దొంగలముఠా కాక తప్పదని హెచ్చరించారు. వినుకొండ అభ్యర్థిగా విస్తృత ప్రచారంలో ఉన్న జీవీ, జగన్ అయి దేళ్ల అబద్ధాల పాలన, హామీలను తుంగలోకి తొక్కిన వైనంపై మీడియాతో ప్రత్యేక ంగా మాట్లాడారు. వైకాపాకు ఎందుకు ఓటేయాలంటే ఏం చెబుతారు? మద్య నిషే ధం మరిచినం దుకా? అమరావతి ఉసురు తీసినందుకా? పోలవరాన్ని అస్తవ్యస్తం చేసినందుకా? మెగా డీఎస్సీ మరిచినందుకా? నిరుద్యోగుల్ని నిండా ముంచి రోడ్డున పడేసినం దుకా? ఇసుకను బంగారంతో సమానం చేసినందుకా? కరెంటు ఛార్జీలు, కోతలతో ప్రజల్ని అల్లాడిస్తు న్నందుకా? వీటిల్లో ఏం చెప్పి తమకు ఓటేయమంటారో చెప్పా లని, ప్రభుత్వానికి సూటి ప్రశ్నలు సంధించారు. పల్నాడు ప్రాంతానికి శాపంలా వెంటాడుతున్న కరవు విముక్తి పథకాన్ని కనీసం పట్టించుకోని ఈ ప్రభుత్వానికి మళ్లీ ఓటెందుకు వేయాలో చెప్పాలని జీవీ ఆంజనేయులు డిమాండ్ చేశారు.

నిజమైన అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-మాచర్ల: నిజమైన అభివృద్ధి సంక్షేమం టీడీపీ, జనసేన, బీజేపీతోనే సాధ్య మని ఆ పార్టీల నాయకులు యాగంటి మల్లికా ర్జునరావు, యనమల కేశవరెడ్డి, నక్షత్రపు ప్రసాద్, విద్యాధరణి మురళి, కొమెరా దుర్గా రావు అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని 3వ వార్డులో పర్యటించారు. వైసీపీ పాలనలో అభివృద్ధి శూన్యం అన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో చంద్రబాబు ప్రకటిం చిన సూపర్ సిక్స్ పథకాలు పేద మధ్యతరగతి కుటుంబాల అభివృద్ధికి దోహద పడతాయన్నారు. నియోజకవర్గ అభివృద్ధి టీడీపీ, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి తోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో మూడు పార్టీల ఉమ్మడి అభ్యర్థుల గెలుపుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గాజుల చిన్న వీరాంజనేయులు, ఉప్పుతోళ్ళ పిచ్చయ్య, మూసిని రమేష్, గద్దం మల్లికార్జునరావు, ఓర్సు క్రాంతి, లాలా గౌడ నాయకులు పాల్గొన్నారు.

జగన్ ప్రభుత్వంలో లెక్కలేనన్ని హత్యలు : మాజీ మంత్రి కన్నా

విశాలాంధ్ర-సత్తెనపల్లి: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వంలో లెక్కలేనన్ని హత్యలు జరిగాయని, దీనికి జగన్ భాధ్యత వహించాలని మాజీ మంత్రి, నియోజకవర్గం ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లా డుతూ కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కొత్త మాధవరంలో ఒకే కుటుంబంలో ముగ్గురు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇంటి యజమాని సుబ్బా రావు ఒంటిమిట్ట చెరువులో దూకి ఆత్మహత్య చేసుకోగా.. ఆయన సతీమణి పద్మావతి, కుమార్తె వినయ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఆ కుటుంబానికి చెందిన మూడెకరాల పొలం అమ్ముదామంటే రెవెన్యూ అధికారులు రికార్డులు తారుమారు చేసి శ్రావణి అనే మహిళ పేరుతో ఉందని చెప్పారనీ తమ ఆస్థి తమ పేరుతో రికార్డుల్లో లేకపోవడంతో ఆ కుటుంబం మొత్తం మూకుమ్మడిగా మనస్తా పంతో ఆత్మహత్య చేసుకుందన్నారు. రెవెన్యూ అధికారులు మోసం చేశారంటూ సూసైడ్ నోట్ రాశారు. ఏమి చేయలేని స్థితిలో చనిపోతున్నామని వాంగ్మూలం రాసారనీ దీనికి భాధ్యత జగన్ ప్రభుత్వానిది కాదా అన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆస్థులు ఏ విధంగా అన్యాక్రాంతం అవుతున్నాయో ఇదొక క్లాసిక్ ఉదాహరణ అని కన్నా అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తో ప్రజల స్థిరాస్తులను లాగేసుకునేందుకు జగన్ రెడ్డి కుట్ర పన్నారనడానికి ఇంతకన్న సాక్ష్యం ఇంకోటి అవసరం లేదన్నారు. జగన్ రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించకపోతే.. ప్రజల ఆస్తులు ఉండవు. వ్యవస్థలను కాపాడి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని మనవి చేస్తున్నానని కన్నా కోరారు.

మాల మహానాడు మండల అధ్యక్షుడుగా తాడిమల్ల

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండల మాల మహానాడు కమిటీ ఎన్నిక మంగళవారం విజయపురిసౌత్లో నిర్వహించారు. మండల అధ్యక్షుడుగా విజయపురి సౌత్కు చెందిన తాడిమల్ల రాహుల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాలల హక్కులు కాపాడేందుకు అందరూ ఐక్యంగా ఉండాలని చెప్పారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన రాహుల్ను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ మాల మహానాడు అధ్యక్షుడు జూపల్లి శ్రీనివాసరావు, సీనియర్ నాయకుడు కట్టా రాయప్ప, కొదమగుండ్ల రామారావు, చింతమళ్ల శ్రీను, చరణ్, ఆర్.దనుంజయ్, అందుగుల యాకోబు, శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల సేవాదళ్ అధ్యక్షులుగా సాయి ప్రసాద్

విశాలాంధ్ర-తాడికొండ : వైసీపీ తాడికొండ మండల సేవాదళ్ అధ్యక్షులుగా బడేపురం గ్రామానికి చెందిన బెజ్జం సాయి ప్రసాదును నియమించారు. ఈ మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు అందాయి. తన నియామకానికి సహకరిం చిన ప్రతిపాడు శాసనసభ్యులు, తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జ్ మేకతోటి సుచరిత, బందరు పోర్టు ఎండీ మేకతోటి దయాసాగర్, మండల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి తనవంతుగా పూర్తి సహకారం అందిస్తానని సాయి ప్రసాద్ మంగళవారం తెలిపారు.

5,6, వార్డుల్లో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

విశాలాంధ్ర-వినుకొండ : వినుకొండ నియోజక వర్గం పట్టణం మరింత అభివృద్ధి చెందాలంటే, మరలా తనను గెలిపిం చాలని వైసీపీ అభ్యర్థి ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు అభ్యర్థించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 5, 6, వార్డులో విస్తృతంగా పర్యటించారు. ప్రజలు గత చంద్ర బాబుపాలన, ఈ ఐదేళ్ల జగన్మోహన్ ె ండ్డిపాలన బేరీజు వేసుకోవాలని బ్రహ్మనాయుడన్నారు. తాను ఈ ఐదేళ్లలో పట్టణ ంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సంగతి ప్రజలు గమనిస్తూనే ఉన్నారని, త్రాగునీటి సమస్య పరిష్కరిం చానని, తనను ఎంపీ. అనిల్ కుమార్ యాదవ్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, విజ్ఞప్తి చేశారు. జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు 80%పై వరకు పూర్తిస్థాయిలో ప్రజల గడపకు చేరాయన్నారు. పట్టణంలో పలు అభివృద్ధి పనులు చేపట్టిన కారణంగా కొద్దిపాటి స్థలాలు ఉన్న మధ్యతరగతి చిన్న కుటుం బాల వారికి స్థలాల రేట్లు పెరిగి ఆర్థికంగా ఎదిగారన్నారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీలోకి వైసీపీ నాయకులు, కార్యకర్తలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని తుమ్మవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఎంపీ లావు శ్రీకృష్ణ దేవాయలు సమక్షంలో 10 కుటుం బాలకు చెందిన వారు రాష్ట్రాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని విశ్వసిస్తూ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిని కండువా కప్పి టీడీపీలోకి ఘనంగా ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ మీ అందరి ఆశీస్సులతో పెదకూరపాడు ఎమ్మెల్యేగా గెలుపొందిన వెంటనే నియోజకవర్గంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తాని వారికి మాట ఇచ్చారు.

కన్నాను గెలిపించండి

విశాలాంధ్ర-సత్తెనపల్లి: సత్తెనపల్లి నియోజకవర్గం జనసేన, భారతీయ జనతా పార్టీ బలపరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణను గెలిపించాలని సత్తెనపల్లి పట్టణ 6వ వార్డ్లో ఎన్నికల ప్రచారంలో గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కన్నా నాగరాజు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలు పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. కన్నా లక్ష్మీనారాయణ ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు నాయకులు, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేనేత రంగం పట్ల నేటి పాలకులు నిర్లక్ష్యం తగదు

విశాలాంధ్ర-పెదకూరపాడు : దేశ స్వాతంత్ర్య సముపార్జనకు ఒక సాధనంగా నిలిచిన చేనేత రంగాన్ని నేటి పాలకులు నిర్లక్ష్యం చేయటం తగదని, చేనేతలకు ప్రాధాన్యత ఇచ్చే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షుడు చిల్లపల్లి సత్యం అన్నారు. మంగళవారం లగడపాడు గ్రామంలో పెదకూరపాడు నియోజకవర్గం జాతీయ చేనేత ఐక్య వేదిక సంఘం కార్యవర్గ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. చేనేతలు అధిక సంఖ్యలో ఉన్న మంగళగిరి, చీరాల, వెంకటగిరి, మదనపల్లి, పొద్దుటూరు, ధర్మవరం, పుట్టపర్తి, ఎమ్మిగనూరు, రాజమండ్రి రూరల్, విశాఖపట్నం సౌత్, గాజువాక వంటి స్థానాల్లో కనీసం 6 అసెంబ్లీ స్థానాల్లో హిందూపూర్, రాజమండ్రి, కర్నూల్ వంటి పార్లమెంట్ స్థానాల్లో కనీసం రెండు స్థానాల్లో అయినా ఇవ్వకుండా అధికారంలో ఉన్న వైసీపీ రెండు అసెంబ్లీ స్థానాల్లో, ప్రతిపక్ష తెలుగుదేశం కేవలం ఒక స్థానాన్ని మాత్రమే ప్రకటించి చేతులు దులుపుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు అనుముల వెంకట్రావు, లగడపాడు గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారు వేంకటేశ్వర్లు, అనుముల రామా రావు, అనుముల రాములు, పుట్టా బ్రహ్మయ్య, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు



విశాలాంధ్ర-శావల్యాపురం : 2023వ సంవత్సరం డిసెంబర్ నెలలో సంభవి ంచిన మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయు టకు ప్రభుత్వం నిదులు మంజూరు చేసినట్లు ఆర్ అండ్ బి ఏఈ కంచేటి నవ్య మంగళవారం తెలిపారు. విను కొండ సబ్ డివిజన్ పరిధిలో తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లను మరమ్మత్తులు చేయుట కొరకు 13 పనులకు గాను రూ.3 కోట్ల 50 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. ఏనుగుపాలెం, ముప్పరాజుపాలెం రోడ్లకు మరమ్మతులు పూర్తయినట్లు ముక్కెళ్ళ పాడు, తంగిరాల రోడ్లకు మరమ్మత్తులు జరుగుతు న్నాయన్నారు. కొచ్చర్ల నుండి శావల్యా పురం వరకు 10 లక్షలు, శావల్యాపురం నుండి కారుమంచి శివారు పల్నాడు జిల్లా సరిహద్దు వరకు 40 లక్షలు నిధులు మంజూరు కాగా రోడ్డు మరమ్మత్తులు జరుగుతు న్నాయని, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల కోడ్ రాకముందే మంజూరు కావడంతో పనులను అప్పుడే ప్రారంభించామని తెలిపారు.

ఆంజనేయ స్వామిని దర్శించుకున్న అల్తాఫ్

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక కొత్తపేట ఆంజనేయ స్వామి దేవాల యాన్ని మంగళవారం ఏపీఆర్ ఎస్ పార్టీ నేత, గుంటూరు తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి షేక్ అల్తాఫ్ దర్శించు కున్నారు. అక్కడి నుంచి ఆయన సాంబశివపేట తదితర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం తమకు అనుకూల ంగా ఉన్నవారికి కాంట్రాక్ట్ కావాలని అప్పగించి వారి ద్వారా పార్టీ ఫండ్ను వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతుందని ఆరోపిం చారు. దేశంలో ఇప్పటివరకు బీజేపీ ప్రభుత్వం ఎన్ని రుణాలు తీసుకుందో ప్రజలకు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో తమ పార్టీ అత్యధిక స్థానాల్లో పోటీ చేస్తుందని ప్రజలు తమకు ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాస్పోర్ట్ పోయినది

చిరుమామిళ్ల పవన్ కుమార్, తండ్రి నర్సయ్య అను నేను పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం బోధిలవీడు గ్రామ నివాసినై యున్నాను. అయితే నాకు సంబంధించిన **Z6417422** నెంబర్ గల పాస్ పోర్ట్ ఈ నెల **15న** మాచర్ల నుండి బోధిలవీడుకు ఆర్టీసీ బస్సులో వెళ్తుండగా కనిపించకుండా పోయినది. ఎంత వెతికినా కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల **సెల్ : 6281045593** నెంబర్కు తెలియజేయగలరు

చెన్నా శ్రీనివాసరావు కాంగ్రెస్ పార్టీలో చేరిక

విశాలాంధ్ర-వినుకొండ : 2019 లో జనసేన పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిల్చున్న వినుకొండ నియోజక వర్గానికి చెందిన చెన్నా శ్రీనివాస రావు మంగళవారం హైదరాబాదులోని లోటస్ పాంట్లో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు గా శావల్యాపురం వైసీపీ కార్యదర్శి చెన్నంశెట్టిమణి, వెంకుపాలెం మాజీ సర్పంచ్ అభ్యర్థి అడపాల రత్తయ్య కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

అమరేశ్వర స్వామికి వెండి వస్తువులు బహుకరణ

విశాలాంధ్ర-అమరావతి : శ్రీ బాల చాముండికా సమేత శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉపాలయంగా ఉన్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి సుమారు 527 గ్రాముల వెండి అర్ధ కిరీటం, తీర్థపు గిన్నె, ఉద్దరిణే వస్తువులు అమరావతి వాస్తవ్యులు కొప్పురావూరి శివ సత్య రాజేంద్రప్రసాద్, రాజ్యలక్ష్మి దంపతులు బహుకరించినట్లు దేవస్థాన సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి వేమూరి గోపి తెలిపారు. సదరు వెండి వస్తువులు సుమారు రూ.43 వేల విలువగల వని ఆయన తెలిపారు. సదరు వెండి వస్తువులను మంగళవారం దాతలు స్వామి వారికి సమర్పించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఉపాలయ అర్చకులు శంకరమంచి రాజేష్, శంకరమంచి రాజశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు. దాతలకు స్వామివారి శేష వస్త్రం, ప్రసాదములు, వేద ఆశీర్వచనములతో బహుకరించారు.

అల్లర్లు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నాం

విశాలాంధ్ర-పెదకూరపాడు : మండల కేంద్రమైన కాశీపాడు, తమ్మవరం గ్రామా లలో సీఐ మంగారావు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలచే ప్రధాన పురవీధుల్లో గురువారం కవాతు నిర్వహిం చారు. మంగారావు మాట్లా డుతూ రానున్న ఎలక్షన్ దృష్ట్యా ఎలాంటి అల్లర్లు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని సీఐ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎలక్షన్ జరుపుకోవాలని మండల ప్రజలకు సీఐ సూచించారు. ఎలా ంటి అల్లర్లు, రిగ్గింగ్ లాంటివి జరిగితే కేంద్ర బలగాలతో చర్యలు తీసుకోబడునని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకట్రావు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ పర్యటనను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : ఈ నెల 28న మాచర్ల మండలం చింతల తండాలో జరిగే నరసరావుపేట ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు పర్యటనను విజయవంతం చేయాలని మాచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్ కోరారు. మంగళవారం విజయపురిసౌత్లో విలేక రుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎంపీ శ్రీకృష్ణదేవరాయులు బంజారాల సమస్యల పరిష్కారం కోసం గిరిజనులతో సమావేశం కానున్నట్లు తెలిపారు. టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి రామిశెట్టి సైదారావు, విజయపురిసౌత్ టీడీపీ అధ్యక్షుడు బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి, జనసేన అధ్యక్షుడు రాహుల్, వస్తుపూరి శ్రీరామూర్తి, కట్టా రాజు, రామ్చంద్, బాబురావు, రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు నమ్మొద్దు : ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలో ఉన్నటువంటి అనిశ్చితి, రాజకీయాన్ని ఆసరాగా చేసుకుని సోషల్ మీడియాలో, కొన్ని పత్రికలలో రకరకాల దుష్ప్రచారాలు వారి వారి ఆలోచనలకు అనుగుణంగా జరుగుతున్నాయని మంగళవారం సాయ ంత్రం పత్రికా ప్రకటన విడుదల చేశారు. నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పెద్దల యొక్క సలహాలను, సూచలను తీసుకుని వారి యొక్క మనోభావాలకు అనుకూలంగానే నిర్ణయం ప్రకటించనున్నట్లు జంగా కృష్ణ మూర్తి తెలిపారు. ఎవరెవరో చేసే అసత్య ప్రచారాలను నమ్మవద్దని ఈ సందర్భంగా ఆయన కోరారు.

పెమ్మసాని వ్యాఖ్యలు సరికాదు

విశాలాంధ్ర-గుంటూరు : ముస్లింల మనోభావాలు దెబ్బతినేలా టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ అన్నారు. గుంటూరులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఉస్మాన్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు లాంలో టీడీపీ ఎంపీ అభ్యర్థి సమావేశం ఏర్పాటు చేసి మత విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. తక్షణమే పెమ్మసాని ముస్లిం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమీషన్ జోక్యం చేసుకుని పెమ్మసానిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ ఆరీఫ్, సయ్యద్ జానీ గోల్డ్, సుధాకర్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అధిక పోషక విలువలు ఉన్న ఫోర్టీ ఫైడ్ రైస్ను వినియోగించాలి

విశాలాంధ్ర-తాడేపల్లి : అధిక పోషక విలువలు ఉన్న ఫోర్టీ ఫైడ్ రైస్ను అందరూ వినియోగించాలని ఎఫ్సీఐ తాడేపల్లి డిపో మేనేజర్లు వర్గీస్, ధనుంజయ్ అన్నారు. మంగళవారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని అంజిరెడ్డి కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణి స్త్రీలకు, బాలింతలకు ఫోర్టీ ఫైడ్ రైస్పై ఎఫ్సీఐకేసీ డిపో ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ క్యూసి రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో రక్తహీనతను పోగొట్టే ఫోర్టీ ఫైడ్ రైస్ను సివిల్ సప్లయ్ ద్వారా ప్రజలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. ఫోర్టీ ఫైడ్ రైస్పై అపోహలకు గురి కావొద్దని అన్నారు. పోషకాలైన ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి 12 లాంటి విటమిన్లు కలపడం ద్వారా ఫోర్టీ ఫైడ్ బియ్యం వస్తాయని, వాటిని ప్రజలెవరూ అపోహ చెంది బియ్యంలో ప్లాస్టిక్ వచ్చిందని వాటిని తొలగించ వద్దన్నారు. బియ్యాన్ని నీటితో కడిగినప్పుడు పైకి తేలి ఆడిన వాటిని పడవేయకూడదని వాటిలోనే పోషక విలువలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లి ఎఫ్సీఐ స్టాఫ్, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆస్తికి సంబంధించిన దస్తావేజులు పోయినవి

యావన్మందికి తెలియజేయునది ఏమనగా పల్నాడు జిల్లా నర్సరావుపేట నివాసి **గుంటక తిమ్మారెడ్డి** కుమారుడు శ్రీనివాసరెడ్డి పిడుగురాళ్ల పట్టణం జానపాడు రోడ్డు నందు గల ఫొటో స్టూడ్ సెంటర్ నందు తన ఆస్తికి సంబంధించిన లింక్ **దస్తావేజులైన 6732/2005 & 6733/2005** (నరసరావుపేట సబ్ రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ అయి గిఫ్ట్ డీడ్స్) లను పోగొట్టుకొని యున్నారు. కావున ఎవరికి అయినా దొరికినచో ఈ క్రింది నంబర్కు తెలియపరచగలరు.

కొలిశెట్టి అశోక్ కుమార్, ఎంబీఏ, బిఎల్.
అడ్వకేట్, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మండలం.
పల్నాడు జిల్లా.
సెల్ : 9032278270